# విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

మంగళవారం, ఫిబ్రవరి 25 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 137


## ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

- ఇరు రాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలి
- నీటి పంపకాలపై కేఆర్ఎంబీ వెల్లడి
- కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ప్రత్యేక సమావేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 24:** కృష్ణా నదీ యాజ మాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం జరిగింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి వాటాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శితో బోర్డు ఛైర్మెన్ ...నికి

వివరాలు 2లో

## ఒక వైపు ర్యాట్ హెూల్ టీమ్.... ఇంకో వైపు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు..

☛జోరుగా రెస్క్యూ ఆపరేషన్

**దోమల పెంట,ఫిబ్రవరి 24:** ఎస్ ఎల్ బి సీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెలికితీయడానికి కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందాలతో పాటు ఆర్మీ, నేవి, సింగరేణి, కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం, జేపీ, నవయుగ లకు చెందిన ఉన్నతాధికారుల బృందం ఇప్పటివరకు ఏడు సార్లు టన్నెల్ లో తనికీలు నిర్వహించాయి.వీరి బృందంలో దాదాపు 584 నిపుణులైన సిబ్బంది ఉన్నారు. ఉత్తరాకండ్ లో జరిగిన విపత్తులలో ఈ బృందాలు రెస్క్యూ ఆపరేషనలను



వివరాలు 2లో

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

- మూజువాణి ఓటుతో ఏకగ్రీవంగా ఎన్నిక

వివరాలు 2లో



## మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ సెటైర్

వివరాలు 2లో



## ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టండి: శ్రీధర్ బాబు

☛క్వీన్స్ లాండ్ ప్రభుత్వ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు

**/హైదరాబాద్, ఫిబ్రవరి 24:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయనున్న 'ఏఐ సిటీ'లో పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా క్వీన్స్ లాండ్ ప్రభుత్వ ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. క్వీన్స్ లాండ్ రాష్ట్ర ఫైనాన్స్, ట్రేడ్, ఎంప్లాయ్ మెంట్ అండ్ ట్రైనింగ్ మంత్రి 'రాసిన్ బేట్స్' ఆధ్వర్యంలోని బృందం సోమవారం బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 'తెలంగాణ–క్వీన్స్‌లాండ్' మధ్య ప్రాధాన్య రంగాల్లో సంబంధాలను మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై

వివరాలు 2లో

## భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

- వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం
- ప్రపంచ బ్యాంక్ వ్యాఖ్యలను గుర్తు చేసిన ప్రధాని
- గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ

**భోపాల్ ఫిబ్రవరి 24:** భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగు తోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12




తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే

వివరాలు 2లో



- ☛తెలంగాణ పనుల్లో మోకాలడ్డుతున్న బిజెపి
- ☛కెసిఆర్ అప్పులకుప్ప చేసి వెల్లారు
- ☛కెసిఆర్ అరెస్ట్ కాకుండా అడ్డుకుంటున్నారు
- ☛కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చేందుకు కుట్రలు
- ☛ఫామ్‌హౌస్‌కే కేసీఆర్ పరిమితం
- ☛బీఆర్ఎస్ ఎవరికి ఓటు వేయాలో బహిర్గతం చేయాలి
- ☛ఎమ్మెల్సీ ప్రచారంలో సిఎం రేవంత్ విమర్శలు

## ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

**కరీంనగర్/నిజామాబాద్,ఫిబ్రవరి24:** ఎస్సీ వర్గీకరణ అంశంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో వివరించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అప్పుల వల్ల రాష్ట్రం ప్రతినెలా రూ.600 కోట్ల వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి తేదీన వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ఆయన పాలనలో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో నోటిఫికేషన్ల హామీలు ఇచ్చినా, అధికారంలో ఉన్నప్పుడు వాటిని అమలు చేయకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనని ఆయన అభిప్రా యపడ్డారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్,మంచిర్యాలలో

వివరాలు 2లో

## ఎమ్మెల్సీ కోటా ఎన్నికల షెడ్యూల్ విడుదల




వివరాలు 2లో

## కుంభమేళా తిరుగు ప్రయాణంలో ప్రమాదం

- ☛మృత్యువాత పడ్డ జహీరాబాద్ ఇరిగేషన్ డిఇ దంపతులు
- ☛ప్రమాదంలో కారు డ్రైవర్ కూడా మృతి



వివరాలు 2లో

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

☛ఒక పక్క ప్రమాదం జరిగితే...



**/హైదరాబాద్,ఫిబ్రవరి24:** ఇందిర మ్మ రాజ్యంలో ప్రజలు, కూలీల ప్రాణాలకు విలువ లేదని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు.. ఎనిమిది మంది ని బలిపీఠం ఎక్కించి, గ్రాడ్యుయేట్స్‌కు గాలం వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో



వివరాలు 2లో

## మేడిగడ్డ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

# ఇరు రాష్ట్రాలు తేల్చుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ ఎక్కువ నీటిని వినియోగించుకున్నందన్న తెలంగాణ శ్రీశైలం నుంచి ఏపీ నీటి వినియోగాన్ని పూర్తిగా ఆపాలని డిమాండ్ చేసింది. నీటి అవసరాలపై ఇరురాష్ట్రాల సీఈలు నిర్ణయానికి రావాలన్న కేఆర్ఎంబీ సాగర్ కింద పంటల దృష్ట్యా నిర్ణయం తీసుకోవాలని కోరింది. ప్రస్తుత ఏడాది కృష్ణా జలాల్లో తెలంగాణకు 131, ఆంధ్రప్రదేశ్ కు 27 టీఎంసీలు మిగిలి ఉన్నాయని ఇటీవల బోర్డు తేల్చింది. ఈ నెల11 వ తేదీ వరకు నాగార్జున సాగర్?లో 510 అడుగుల పైన 63, శ్రీశైలంలో 834 అడుగుల పైన 30 టీఎంసీల నీరు మిగిలి ఉంది. రెండు జలాశయాల్లో నీటి నిల్వలు, జూన్ – జూలై వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ ఔట్ లెట్ల నుంచి నీరు తీసుకునే ప్రణాళిక వివరాలు ఇవ్వాలని రెండు రాష్ట్రాలను ఇప్పటికే బోర్డు కోరింది.

## ఒక వైపు ర్యాట్ హెూల్ టీమ్... ఇంకో వైపు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు..

(మొదటి పేజీ తరువాయి)

సమర్థవంతంగా నిర్వహించాయి. వీరితోపాటు 14 మంది ర్యాట్ ( ర్యాట్ హెూల్ టీమ్)మైనర్స్ ల సేవలను ముమ్మరంగా ఉపయోగిస్తున్నారు. వీరితోపాటు , టన్నెల్ లో ఉన్న వారి ఆచూకి తెలుసుకునేందుకు స్నిప్పర్ డాగ్స్ లను కూడా రప్పించారు.అయితే, నీరు ఉన్నందున ఈ స్నిప్పర్ డాగ్స్ లోపలికి వెళ్లలేక పోయాయి. ఇప్పటికే డ్యామేజి అయిన కన్వేయర్ బెల్ట్ కు మరమ్మత్తులు చేపట్టారు.కాగా, టన్నెల్ లోపలికి పై నుండి రంధ్రం చేసి లోపలికి వెళ్ళాలన్న (వర్టికల్ డ్రిల్లింగ్ ) ప్రతిపాదనను తోసిపుచ్చారు. 5 గ్యాస్ కట్టింగ్ మిషన్లు రేయిం, పగల్లు పని చేస్తున్నాయి. కాగా, టన్నెల్ లో సహాయ కార్యక్రమాలను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేడు ఉదయం నుండి దోమలపెంట ప్రాజెక్టు సైట్ లో ఉండి పర్యవేక్షిస్తున్నారు.

## ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టండి: శ్రీధర్ బాబు

(మొదటి పేజీ తరువాయి)

చర్చించినట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. త్వరలో రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ గురించి ప్రత్యేకంగా వివరించామన్నారు.జీవ విజ్ఞానం, ఔషధ తయారీ రంగంలో అగ్రగామిగా ఉన్న తెలంగాణతో కలిసి పని చేసేందుకు ప్రతినిధుల బృందం ఆసక్తి వ్యక్తం చేసిందన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే క్రీడా విశ్వ విద్యాలయానికి సహకరించాలని కోరగా అంగీకరించారన్నారు. స్కిల్ యూని వర్సిటీ ఏర్పాటును ప్రత్యేకంగా అభినందించారని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన కోర్సులపై బృంద సభ్యులు ఆసక్తి వ్యక్తం చేశారన్నారు. క్వీన్స్ లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ సీఈవో జస్టిన్ మెక్ గవాన్, ఆస్ట్రేలియన్ కాన్సుల్ జనరల్(బెంగళూర్) హిల్లరీ మెక్ గెచీ, ఆస్ట్రేలియన్ కాన్సుల్ జనరల్(బెంగళూర్) కన్సల్ ఆండ్రయా కాలిస్టర్, పాలసీ రీసెర్చ్ అసోసియేట్ కృతికా సుబ్రహ్మణ్యన్, ట్రేడ్ కమిషనర్ అభినవ్ భాట్ల, మనీష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 24:** అసెంబ్లీ స్పీకర్‌గా రోహిణి నియోజకవర్గం సీనియర్ బీజేపీ ఎమ్మెల్యే విజేందర్ గుప్తా ఎన్నికయ్యారు. అసెంబ్లీ సమావేశాలు సోమవారంనాడు ప్రార ంభం కాగా, స్పీకర్ పదవికి విజేందర్ గుప్తా పేరును ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రతిపాదిం చారు. దీనికి బీజేపీ ఎమ్మెల్యే మంజిందర్ సింగ్ సిర్సా మద్దతు పలికారు. అనంతరం మూజువాణి ఓటుతో విజేందర్ గుప్తా ఎన్నికయ్యారు.సభా సంప్రదాయం ప్రకారం స్పీకర్‌గా విజేందర్ గుప్తా ఎన్నిక కాగానే ఆయనను ముఖ్యమంత్రి రేఖా గుప్తా, విపక్ష నేత సాదరంగా స్పీకర్ సీటు వరకూ తోడ్కొని వెళ్లారు. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులందరికి కంటే ఎక్కువ మెజారిటీతో విజేందర్ గుప్తా గెలిచారు. తన సమీప ఆప్ అభ్యర్థిపై 37,000 ఆధిక్యంతో ఆయన గెలుపొందారు. కాగా, సోమవారంనాడు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ అరవింద్ సింగ్ లవ్లీ చేత లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. తొలుత రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేయగా, క్యాబినెట్ మంత్రులు, ఇతర బీజపీ ఎమ్మెల్యేలు, ఆప్ ఎమ్మెల్యేలు వరుసగా ప్రమాణస్వీకారం చేశారు. ఒకవైపు అసెంబ్లీ సమావేశా లు జరుగుతుండగానే బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఆప్ ప్రయత్నాలు ప్రారంభించింది. మహిళలకు రూ.2.500 ఆర్థిక సాయం ఇస్తామని ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం రేఖాగుప్తా కార్యాలయం వద్ద మాజీ ముఖ్యమంత్రి అతిషి, ఆప్ ఎమ్మెల్యేలకు నిరసనలకు దిగారు. మార్చి 8వ తేదీన తొలి ఇన్‌స్టాల్‌మెంట్ మహిళా లబ్ధిదారులకు చేరాలని డిమాండ్ చేశారు.

# ఎస్సీ వర్గీకరణలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

మాదిగను కౌగిలించుకుంటారని, కానీ వర్గీకరణ మాత్రం చేయరని విమర్శించారు. తాము వర్గీకరణపై అసెంబ్లీ తీర్మానం చేసి ఆమోదింపజేశామని గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రోకు అనుమతి రాకుండా కేంద్రంపై కిషన్ రెడ్డి ఒత్తిడి తెచ్చారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకున్నారు, నాకు క్రెడిట్ వస్తదని తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. సట్టభద్రులు అండగా నిలబడండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తానని సిఎం అన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేయకుండా బీజేపీ అడ్డుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోందన్నారు. కేటీఆర్ అరెస్టు కాకుండా చూస్తున్నందుకు బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోంది. కార్ రేసులో కేటీఆర్ ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదు.. ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును ఎప్పుడు విదేశాల నుండి రప్పిస్తారు. బండి సంజయ్ శాఖ పనే కదా ఇది..? సారు రాగానే బొక్కలో వేస్తాం.. వారితో చీకటి ఒప్పందాలు చేసుకుని కాపాడుతున్నారు. ఉుగితాలు ఇచ్చి డ్రామాలు చేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం ఏడాది వ్యవధిలోనే 55,163 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, ఇందులో 11,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కూడా చేపట్టామని వెల్లడించారు. అంతేకాదు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా పూర్తిస్థాయిలో సేవా నిధులు అందించలేని స్థితికి రాష్టాన్ని కేసీఆర్ ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రూ.8 వేల కోట్ల పెండింగ్ బకాయిలు ఉండగా, తమ ప్రభుత్వం వచ్చాక వాటిని చెల్లించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలను నిర్లక్ష్యం చేసిందని, దీని వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, పదోన్నతులు, బదిలీలను అమలు చేసినట్లు వివరించారు. రాహుల్ గాంధీ ఆశయాల మేరకు తెలంగాణ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎవరూ చేయలేని సాహసం చేసి, కులగణనను చేపట్టిందని ప్రకటించారు. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థవంతంగా నిర్వహించి, సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతోందని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణనను మరింత విస్తృతంగా అమలు చేస్తామని అన్నారు.కేసీఆర్‌పై తన విమర్శలను మరింత తీవ్రతరం చేసిన రేవంత్ రెడ్డి, ప్రజలు ఆయనను తిరస్కరించినప్పటికీ ఆయనలో మార్పు రాలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోయినా, ప్రజల తీర్పును గౌరవించకుండా కేసీఆర్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రజా సేవను విడిచిపెట్టి ఫామ్ హౌస్ రాజకీయాల్లో మునిగిపోయారని, తెలంగాణ ప్రజలకు అతనిలో ఇక నమ్మకం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంతో పేగు బంధం తెంచుకొని పార్టీ పేరు కూడా మార్చుకోవడం రాజకీయ దివాళా తీయడమేనని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ప్రజలు వాటిని గమనించి మద్దతు ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు.

# భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15–20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నానని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థ పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ కోటా ఎన్నికల షెడ్యూల్ విడుదల




**అక్షర వేదం/హైదరాబాద్,ఫిబ్రవరి 24:** తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఏపీలోని ఐదుగురు, తెలంగాణలోని ఐదుగురు ఎమ్మెల్సీల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్‌ను ప్రకటించింది. తాజా షెడ్యూల్ ప్రకారం మార్చి 3వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. మార్చి 20వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. తెలంగాణలో మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాశ్ రెడ్డి, మల్లేశం ఎగ్గే, మీర్జా రియాజుల్ హాసన్ ఎఫెందీ.. ఏపీలో కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, పరచూరి అశోక్ బాబు, బి. తిరుమల నాయుడు, యనమల రామకృష్ణుడు పదవీకాలం మార్చి 30వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆయా స్థానాల ఎన్నికలకు ఈసీ షెడ్యూల్‌ను ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం మార్చి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నారు. 11వ తేదీన స్క్రుటినీ ఉంటుంది. మార్చి 13వ తేదీలోపు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు గడువునిచ్చారు. ఇక మార్చి 20 వ తేదీన ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు కౌంటింగ్ చేపడతారు. మార్చి 24వ తేదీలోపు మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమేనని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రికే జరిగిన ఘోర దుర్ఘటనపై సీరియస్‌నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటది, రెస్క్యూ ఆపరేషన్ ఎలా ముందుకు సాగుతదని ప్రశ్నించారు. ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలు చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ.. ఒక్కసారి క్షతగాత్రుల ఆర్థనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు వెళ్లే టైమ్ లేదా అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా అంటూ ధ్వజమెత్తారు. ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున వారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచి ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి, సర్కారుకు కనీస మానవత్వం కూడా లేదా అన్నారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు, ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యుయేట్స్ కు గాలం వేసేందుకు సిద్ధమైన సీఎంను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. సరైన సమయంలో కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాత పెడ్తారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ సెటైర్



**/హైదరాబాద్,ఫిబ్రవరి 24:** కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి రాకపోవడంపై మంత్రి కొండా సురేఖ తనదైన శైలిలో సెటైర్ వేశారు. నిన్న జరిగిన భారత్–పాక్ క్రికెట్ మ్యాచ్‌లో కోహ్లీ బద్దలు కొట్టిన రికార్డును ప్రస్తావిస్తూ మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ పలు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం పెద్ద రికార్డే కదా అంటూ సెటైర్ వేశారు. దుబాయ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీం ఇండియా ఘన విజయం సాధించడం హర్షణీయమన్నారు. 6 వికెట్ల తేడాతో భారత్ బంపర్ విక్టరీ కొట్టిన విషయం అందరం టీవీలో చూసి సంబురపడ్డామన్నారు.

# కుంభమేళా తిరుగు ప్రమాణంలో ప్రమాదం

- మృత్యువాత పడ్డ జహీరాబాద్ ఇరిగిషన్ డిఇ దంపతులు
- ప్రమాదంలో కారు డ్రైవర్ కూడా మృతి



**/వారణాసి/సంగారెడ్డి,ఫిబ్రవరి24:** మహాకు ంభమేళాకు వెళ్లివస్తూ తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. వీరంతా సంగారెడ్డి జిల్లా వాసులుగా గుర్తించారు. కుంభమేళా ముగింపు దశకు చేరుకోవడంతో ఎంతో మంది భక్తులు తరలివెళ్లి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేస్తున్నారు. అందరిలాగే సంగారెడ్డి జిల్లాకు చెందిన కొందరు భక్తులు మహాకుంభమేళాకు వెళ్లారు. అక్కడ పుణ్యస్నానాలు ఆచరించారు. మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించడంపై వారంతా ఎంతో భక్తిపారవశ్యంతో మునిగిపోయారు. తిరిగి సొంత జిల్లాకు వెళ్లేందుకు పయనమయ్యారు. కానీ అంతలోనే అనుకోని ఘటన పెను విషాదాన్ని నింపింది. వీరు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారణాసి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు సంగారెడ్డి జిల్లా వాసులు మృత్యువాతపడ్డారు. కుంభమేళాకు వెళ్లి వస్తుండగా భక్తులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. రోడ్డుపై వస్తుండగా వారికి ఎదురుగా ఉన్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయే సమయంలో అటుగా వస్తున్న టిప్పర్‌ను కారు బలంగా ఢొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో జహీరాబాద్ ఇరిగేషన్ డీఈ వెంకటరామిరెడ్డి (46), భార్య విలాసిని (40) మృతి చెందారు. అలాగే కారు డ్రైవర్ మల్లారెడ్డికి కూడా మృత్యువాతపడ్డారు.

# మేడిగడ్డ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు

- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు



**/హైదరాబాద్,ఫిబ్రవరి 24:** మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన ఘటనలో భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్? రావు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. దీంతో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడానికి నాసిరకమైన నిర్మాణంతో పాటు సరైన డిజైన్ లేకపోవడమే కారణమంటూ భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి భూపాలపల్లి లోయర్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిని లోయర్ కోర్టు కొట్టివేయడంతో జిల్లా న్యాయస్థానంలో రాజలింగమూర్తి క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. రాజలింగమూర్తి పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్?రావుతో కలిపి ఆరుగురికి నోటీసులను జారీ చేసింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టుకు పరిధి లేకున్నా పిటిషన్‌ను విచారణకు స్వీకరించిందని సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు ఇది విరుద్ధమని కేసీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గత విచారణ సందర్భంగా జిల్లా కోర్టు ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. ఫిర్యాదుదారు రాజలింగమూర్తి గత వారం హత్యకు గురయ్యాడు. విచారణ సందర్భంగా ఈ విషయం హైకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతి చెందిన తర్వాత ఇక ఆ పిటిషన్‌ను ఎలా విచారిస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదుదారు మృతి చెందినా పిటిషన్‌ను విచారించొచ్చని వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పును చదివి వినిపించారు. మేడిగడ్డ బ్యారేజీ వల్ల లక్షా 30వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందన్న విషయాన్ని ఫిర్యాదుదారు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పీపీ వాదించారు. ఇందులో ప్రజాప్రయోజనం ఉన్న దృష్ట్యా పిటిషన్‌ను విచారించొచ్చని పీపీ వాదించారు. గతంలో ఇదే హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం జిల్లా కోర్టుకు ఉత్తర్వులు జారీ చేసే

# కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

- పట్టభద్రులు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి వైపే ..
- ఏడాదిలో 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ..
- సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగుల పక్షపాతి ..

**తూప్రాన్, ఫిబ్రవరి24, మెదక్ టుడే న్యూస్.**
తెలంగాణ రాష్ట్రంలో యువతకు నైపుణ్యాల కల్పనకు స్కిల్ యూనివర్సిటీ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు,ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ కు పట్టం కట్టండి.పట్టబధ్రులకు నిరుద్యోగ జేఏసీ నేతలు రాష్ట్ర నాయకులు జోగినాథ్ యాదవ్,బాలసాయి హరిప్రసాద్ లు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతిక్షణం నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాటం చేస్తూ ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ఒక ఏడాదిలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వైపే పట్టబధ్రులు ఉన్నారని నిరుద్యోగ జేఏసీ నేతలు జోగినాథ్ యాదవ్,బాలసాయి హరి ప్రసాద్ అన్నారు.సోమవారం గజ్వేల్ నియోజక వర్గం నియోజకవర్గంలోని తూప్రాన్ లో పట్టభధ్రులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగ జేఏసీ నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పని




చేస్తుందన్నారు. గత పది ఏళ్లలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన నిరుద్యోగులకు పెద్దపీటవేస్తూ అధికారం చేపట్టిన ఏడాదిలోనే 56వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు భరోసా గా నిలబడుతూ జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ప్రభుత్వ రంగంలోనే కాకుండా ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలతో పాటు ఉపాధి కల్పన మార్గంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్న విషయాన్ని నిరుద్యోగులు గమనించా లన్నారు. గత నెలలో దావోస్ వేదికగా జరిగిన అంతర్జాతీయ సదస్సులో తెలంగాణకు రూ. ఒక లక్ష అరవై అయిదు వేల కోట్ల పెట్టుబడులు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభించనుందన్నారు. ప్రైవేట్ రంగంలో యువతకు మెరుగైన వృత్తి నైపుణ్యాలను కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పి అత్యుత్తమ ప్రమాణాలతో వివిధ రంగాలలో శిక్షణ అందిస్తుందన్నారు. దానికి తోడు విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలు పొందేలా ప్రతి నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నెలకొల్పి అత్యుత్తమ విద్యను అందించే విధంగా కృషి చేస్తుందన్నారు. తెలంగాణలోని పట్టబధ్రులు చైతన్యవంతులని తమకు అన్ని విధాల న్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి సేవలను వారు అర్థం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభధ్రుల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ఉమ్మడి మెదక్ ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ పట్టభధ్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో పట్టభధ్రులు శ్రీకాంత్ బధ్రునాయక్, శ్రావణ్,శివకుమార్,నరేందర్ మహిపాల్తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోమారనున్న ఫ్యూచర్ సిటీ రూపురేఖలు

**హైదరాబాద్**
హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ వరుసలో నాలుగో సిటీగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయా లన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,దార్శనికత దిశగా అడుగులు పడుతున్నాయి. ఇది కాలుష్యరహిత గ్రీన్ సిటీ గా ప్రపంచంలోనే అద్భుత నగరాల సరసన చేరాలన్నది ఆయన సంకల్పం...ఇందులో భాగంగా హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ సంస్థ హెచ్ఎండీఏ, టీజీఐఐసీలతో కలిసి మెట్రో రైల్ విస్తరణ ప్రణా ళిక సిద్ధం చేస్తోంది.ఫ్యూచర్ సిటీకి అనువుగా గ్రీన్ కారిడార్లను అభివృద్ధి చేసి, అంతర్జాతీయ విమానా శ్రయం నుండి త్వరితగతిన సులభంగా ఫ్యూచర్ సిటీకి చేరుకునే ప్రణాళిక ఉండాలన్నది ముఖ్యమంత్రి అభిమతం..ఈ ఆలోచనలు వాస్తవ రూపం దాల్చేందుకు కసరత్తు చేస్తున్నామని, దాదాపు పదిహేను వేల ఎకరాలలో విస్తరించనున్న భవిష్యనగరిని కాలుష్య రహిత నగరంగా రూపొం దించడంలో,



దానికి అంత ర్జాతీయ స్థాయి ప్రయాణ సౌకర్యాలు కల్పించడంలో మెట్రో రైలుతో కూడిన ఈ గ్రీన్ కారిడార్ ప్రముఖ పాత్ర వహిస్తుందని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమి టెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.మెట్రో కారిడార్ సర్వే పనులను మెట్రో ఎండీ క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఎయిర్ పోర్ట్ నుండి మీర్ ఖాన్ పేట్ లో నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు మెట్రో కారిడార్ డీపీఆర్ తయారీకి అనేక సూచనలు చేశారు. కొంగర కలాన్ దాటిన తరువాత ప్రస్తుతం రోడ్ లేకపోవడం వల్ల కాలిన దకన కొండలు, గుట్టలు దాటుకుని ఆయన ఈ క్షేత్ర పర్యటన జరిపారు.శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం దాదాపు 40 కిలోమీటర్లు ఉంటుంది. ఎయిర్ పోర్ట్ టెర్మినల్ నుండి మొదలై, కొత్తగా ఏర్పరచబోయే మెట్రో రైల్ డిపో పక్క నుండి ఎయిర్ పోర్ట్ సరిహద్దు గోడ వెంబడి ఎలివేటెడ్ మార్గంగా మన్సాన్ పల్లి రోడ్డు గుండా 5 కిలోమీటర్లు ముందుకు సాగాక పెద్ద గొల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ కి చేరుతుందని మెట్రో ఎండీ తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్**
**మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం ముందు జర్నలిస్టుల నిరసన**

(మేడ్చల్ కుత్బుల్లాపూర్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగాసోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల పరిస్థితులు దారు ణంగా మారాయి. అనేక ఒడిదుడుకుల మధ్య వృత్తిబా ధ్యతలు నిర్వ ఇహిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో బతు కులీ డుస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే అర్హులైన జర్నలి స్టులందరికీ కొత్త అక్రిడేషన్, హెల్త్ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయి. ఈనేపథ్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్క రిం చా లని ప్రభుత్వాన్ని కోరారు..జిల్లా కోశాధికారి బెలిదే అశోక్ మాట్లా డుతూ ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలి. జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు.కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు.జిల్లా సహాయ కార్యదర్శి జి రోజా రాణి మాట్లా



డుతూ మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, మహిళా జర్నలిస్టులకు భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు..తదనంతరం ప్రతినిధి వర్గం మేడ్చల్ జిల్లా అదరపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నరసింహా యాదవ్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు గడ్డమీద అశోక్, మల్కాజ్గిరి అధ్యక్షులు పబ్బు మల్లేష్ గౌడ్, ఉప్పల్ అధ్యక్షులు గంజి కృష్ణ, కూకట్ పల్లి నాయకులు కట్టెల మల్లేష్, తదితరులు పాల్గొ న్నారు. మేడ్చల్ జిల్లా లోని అన్ని నియోజకవర్గాల నుంచి దాదా పు 120మందిజర్నలిస్టులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాయమాటలు చెప్పి ఇంకెంతకాలం అమాయక ప్రజలను మోసగిస్తావు

**-ఎమ్మెల్యేకు కూకట్ పల్లి కాంగ్రెస్ నేతల ప్రశ్న**

(కూకట్ పల్లి మాయమాటలు చెబుతూ కూకట్పల్లి నియోజకవర్గం అమాయక ప్రజలను ఇంకా ఎంతకాలం మోసగిస్తావు, ఇక నీ మోసాలు, ఆటలు సాగనీయకుండా అడుగడుగునా అడ్డుపడుతూ అమాయక ప్రజలను మేల్కొలిపే కార్యక్రమాలను చేపడతామని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యనేతల సమావేశంలో నేతలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, కూకట్పల్లి మున్సిపల్ కౌన్సిల్ మాజీ వైస్ చైర్మన్ మల్లిగారి లక్ష్మయ్య మాట్లాడుతూ సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలానగర్ డివిజన్ కు చెందిన అనేకమంది బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు చెప్పుకుంటున్న కూకట్పల్లి ఎమ్మెల్యే




మాధవరం కృష్ణారావు పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని, కేవలం నలుగురు కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారని స్పష్టం చేశారు. పుట్టపాక మధు ఇటీవలే చిల్లర దందాలు చేస్తూ, స్థానిక గుడిసె వాసుల వద్ద నుండి పెద్ద మొత్తంలో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నాడని, ఇలాంటి చర్యలు కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు తెస్తాడని ముందుగానే గ్రహించి కాంగ్రెస్ పార్టీ నుండి తొలగించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఆటలు సాగవని తొలగించడంతోనే నలుగురిని వెంటేసుకుని పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేరుతున్నట్లు ప్రకటించుకున్నాడని ఎద్దేవా చేశారు. దీనికి ఎమ్మెల్యే సమర్థించి చిల్లరగాళ్లను సంకనెక్కించుకుని ఓ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు మీడియాలో ప్రకటించుకోవడం సిగ్గుమాలిన పని ఇంకొకటి లేదని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన వాళ్లకే మళ్ళీ బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు అదే కార్యకర్తలకు మళ్లీమళ్లీ గులాబీ కండువా కప్పిన దౌర్భాగ్య పరిస్థితి ఇంకొకటి ఉండదని వ్యంగ్యంగా విమర్శించారు. ఎమ్మెల్యేకు ఇంతటి దౌర్భాగ్య పరిస్థితిపట్టడం ఆలోచించదగ్గ విషయమని అన్నారు. కార్పొరేటర్లు వెంటేసుకుని బొందలగడ్డలు తిరుగుతున్న ఎమ్మెల్యేకు రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి కార్పొరేటర్లను బొంద పెట్టే పరిస్థితి వస్తుంది కాచుకో అంటూ సవాల్ విసిరారు. నియోజకవర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే అవి సరిపోవట అని తీవ్రంగా ఆగ్రహించారు. అభివృద్ధికి నిధులు కావాలా లేక సరిపోతలేవని సాకు చెప్పడం ఒక్కటే ఎమ్మెల్యే నేర్చుకున్నాడని అన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి సిపిఎం సంపూర్ణ మద్దతు

**మతోన్మాద బీజేపీని ఓడించండి**
**అనుభవజ్ఞుడు,విద్యావేత్త ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి నగర కార్యదర్శి గుడికందుల సత్యం**

**కరీంనగర్, ఫిబ్రవరి 24** కరీంనగర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో సిపిఎం నగర కమిటీ సమావేశం ఆసంపెల్లి వినయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హాజరైన సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ ఉమ్మడి నాలుగు జిల్లాలలో నలుగురు బిజెపి ఎంపీలు ఉండి కేంద్ర బడ్జెట్లో నిధులు తీసుకురావడంలో వైఫల్యం చెందారని, తెలంగాణ విభజన హామీలను ఏ ఒక్కటి బిజెపి నెరవేర్చలేదని, కరీంనగర్ జిల్లాకు బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రిగా ఉండి కూడా సైనిక్ పాఠశాల గాని, కొత్తగా నవోదయ పాఠశాలలు గాని, సైనిక్ పాఠశాలలు తీసుకు రాలేదని, కాజీపేట రైల్వే కోచ్, గిరిజన యూనివర్సిటీ విభజన హామీలలో ఉన్నప్పటికీ ఏ ఒక్క అభివృద్ధి పని సాధించకుండా, బిజెపి కేవలం కులాల, మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తుందని విమర్శించారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి




వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక కొత్త ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలనే ఊడగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి అధికారన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. వ్యాపారవేత్త, అనుభవ రహితుడు అంజిరెడ్డికి టిక్కెట్ ఇచ్చి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకోవాలని చూస్తున్నారని, ప్రజలు గమనించి బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. సిపిఎం రాజకీయ విధానం మేరకు బిజెపిని ఓడించగలిగే శక్తి, విద్య, సామాజిక సేవ అనుభవం ఉన్న వ్యక్తి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డినే అని, కాంగ్రెస్ అభ్యర్థి అయిన వూట్కూరి నరేందర్ రెడ్డి కి సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నమని నరేందర్ రెడ్డి గెలుపుకు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, మేధావులను, గ్రాడ్యుయేట్లను, కలిసి విస్తృత ప్రచారం చేసి నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యురాలు కోనేటి నాగమణి,నగర కమిటీ సభ్యులు గాజుల కనకరాజు, వట్టి జగదీష్,వినయ్,చేని రోజా,తదితరులు పాల్గొన్నారు.

# యునెస్కో అంతర్జాతీయ మాతృభాషా సదస్సులో మల్లారెడ్డి ప్రెసెంటేషన్





**కరీంనగర్, ఫిబ్రవరి 24**
ఫ్రాన్స్ దేశం పారిస్ నగరంలోని యునెస్కో ప్రధాన కార్యాలయంలో ఈనెల 24 నుండి 26 తేదీలలో జరుగుతున్న అంతర్జాతీయ మాతృభాషా రజితోత్సవ సదస్సులో డా కొత్తిరెడ్డి మల్లారెడ్డి పాల్గొని తన పరిశోధనాంశాన్ని ప్రెజెంటేషన్ చేసారు. డా.మల్లారెడ్డి మాటాడుతూ యునెస్కో ప్రపంచ వ్యాప్తంగా 8324 భాషలను గుర్తిస్తే అందులో సుమారు ఐదవ వంతు భాషలు భారతదేశంలో మాట్లాడుతూన్నారని అన్నారు. ఏతే మన ఇండియా కేవలం 22 భాషలను మాత్రమే అధికారిక భాషలుగా గుర్తించి భారతరాజ్యాంగ 8వ షెడ్యూల్డులో చేర్చగా ఆ భాషల్లో మాత్రమే అధికారిక కార్యక్రమాలు, విద్యాబోధన నిర్వ హించ బడుతున్నాయి. ముఖ్యంగా 2047 లోగా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఏర్ప డబోతున్న క్రమంలో భారతరాజ్యాంగం కల్పి ంచిన ప్రధాన హక్కులు సమానత్వం, వాక్కు స్వాతంత్ర్యం మరియు అందరికి సమాన విద్యా వకాశాలు షెడ్యూలులో లేని, పరిపాలనకు దూరంగా ఉన్న భాషలకు అందుబాటులోకి తీసుకు రావడమే తన పరిశోధన లక్ష్యమని మల్లారెడ్డి పేర్కొన్నారు. యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ ఫేస్ (యు.పి.ఐ) తరహాలో యూనిఫైడ్ లాంగేజ్ ఇంటర్ఫేస్ (యు.ఎల్.ఐ) రూపకల్పన ద్వారా ఇది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దానికి ప్రభుత్వం సహకారం అందించాలని, పరిశోధకులు, భాషావేత్తలు మరియు సాంకేతిక నిపుణులు కలసి కృషి చేస్తే, ఇది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుంచి సుమారు 400 వందల మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు.డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి యునెస్కో సదస్సులో పాల్గొన్న సందర్భంగా ప్రిన్సిపాల్ డా. పి ఇందిరాదేవి, టి.జి.సి.జి.టి.ఎ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె సురేందర్ రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఐడి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ కె లింగారెడ్డి, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ బి రేణుక, స్టాఫ్ సెక్రెటరి కె నరేందర్ అధ్యాపకులు డా.జె.సరళఝాన్సీ, డా.జి. ఓదెలు, హెచ్.పల్లవి, డా.బి.సుమలత, వి.రమ, ఐ.మంగమ్మ, డా.బి.మహిపాల్ రెడ్డి, డా.వి. స్వరూపారాణి, డా.జి.స్వప్న, ఎ.శ్రీధర్ విద్యా ర్థినీ విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# పటిష్టమైన ప్రణాళికతో, ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు,మహాశివరాత్రి జాతర నిర్వహణ

**ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం అధికారులు, సిబ్బంది ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**వార్తలు ప్రతినిధి వేములవాడ**
ఈనెల 27న జరగనున్న ఉపాధ్యా య, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వ హణ, 25,26,27 తేదీల్లో జరుగు మహా శివరాత్రి జాతరకు సంబంధించి ఈరోజు వేము లవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డిఎస్పి లు, సి.ఐ,ఆర్.ఐ,ఎస్.ఐలతో భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి ప్రత్యేక సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ....ఈ నెల 27 తేదీన జరుగు ఎమ్మెల్సీ (%మీజ%) ఎన్నికల సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు,ఎలక్షన్ రోజు,ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని,పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండలని,ఎన్నికల సమయంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని,పోలింగ్ ప్రక్రియ సజావుగా, నిష్పక్షపాతంగా సాగేందుకు వారు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అదికారులను ఎస్పి గారు ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ,పట్టభద్రుల పోలింగ్ కి సంబందించి 41 పోలింగ్ కేంద్రలో 23,347 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకుంటారని పోలింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి పూర్తి అయేంత వరకు పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను పటిష్టమైన ఎస్కార్ట్ తో స్ట్రాంగ్ రూమ్ లకు తరలించవలసి ఉంటుం దన్నారు.శాంతి






భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత..ఈ నెల 25,26,27 తేదీల్లో జరుగు మహాశివరాత్రి జాతర సందర్భంగా పోలీస్ శాఖ తరుపున సుమారు 1500 పోలీస్ అధికారులు, సిబ్బంది తో పటిష్ట భద్రతఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివిధ ప్రాంతాల్లో బందోబస్తు లో ఉంటే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వివిధ శాఖల సమన్వయంతో సుదూర ప్రాంతాల నుండి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో రాజన్న దర్శన అయ్యేలా చూడాలన్నారు. పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద,పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉండే అధికారులు ,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నియంత్రణ చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ లు, ఆర్.ఐ లు,ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**వార్తలు ప్రతినిధి వేములవాడ**
ఈనెల 25,26,27 తేదీల్లో జరుగు మహా శివరాత్రి జాతరకు దేశం నలుమూలల నుండి తరలివచ్చే వేలాదిమంది భక్తులకు ఎలా ంటి ఇబ్బందులు కలగకుండా, దేవాలయ పరిసర ప్రాంతాలను,దర్శన ప్రదేశాలు ,ధర్మ గుండం,శివర్చన జరుగు ప్రదేశం,వీఐపీ పా ర్కింగ్, జనరల్ పార్కింగ్ ప్రదేశాలను, పరి శీలించి భారీ కేటింగ్ ఏర్పాటు చేయాలని ,భారీ సంఖ్యలో వచ్చే వాహనాల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్స్, వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేయ డానికి తగు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధి కారులను ఆదేశించారు.ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఆలయ ఈఓ వినోద్, ఈఈ రాజేష్, డి ఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామ్ కిషన్ రావు, ఏఈఓ లు శ్రవణ్ కుమార్, జి అశోక్ కుమార్, ఆలయ సిబ్బంది ఉన్నారు

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**ఎన్నికల ప్రచారంలో బిజెపి నేతలు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, ఎడ్ల జోగిరెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర**



**కరీంనగర్ :** ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్, మహాత్మా నగర్, తిమ్మాపూర్ ప్రాంతాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర లు సోమవారం రోజున విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పట్టభద్రులు, టీచర్స్ లను కలిసి బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి సమస్యలనుగాలికివదిలేసిందన్నారు. అందుకేనిరుద్యోగ పట్టభద్రులు , టీచర్స్ గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తగిన గుణపాఠం చెప్పారని , అభయంతోనే నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ని కొనితెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత బిఆర్ఎస్ బాటలోనే నడుస్తుందన్నారు. నిరుద్యోగ పట్టభద్రులకు ప్రతినెల రూ.4000 ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిందని , నేడు 14 నెలల కాలమైనా ఏ ఒక్కరికి నిరుద్యోగ భృతి ఇవ్వలేక పోయిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఒక్కో నిరుద్యోగి 54 వేల రూపాయలు బాకీ పడిందన్నారు. ఇక ఉద్యోగులు కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేని పరిస్థితిలో ఉన్నారని, టీచర్స్ అనేక సమస్యలు ఇబ్బందులతో బాధపడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. పట్టభద్రుల , టీచర్స్ ల సమస్యల పరిష్కారం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ భృతి హామీ తో నిరుద్యోగ పట్టబద్రుల ఓట్లు దండుకొని మోసం చేసిన కాంగ్రెస్ కు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు కనీస బెనిఫిట్స్ కూడా అందించలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి టీచర్స్ కూడా తగిన బుద్ధి చెప్తారన్నారు. పట్టభద్రుల , టీచర్స్ ల సమస్యల కోసం కొట్లాడింది, ముఖ్యంగా 317 జీవో కు వ్యతిరేకంగా ఉద్యమించింది కేవలం బిజెపి యే నని ఈ సందర్భంగా చెప్పారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఆశీర్వదిస్తే పట్టభద్రుల, టీచర్స్ గొంతుకను శాసనమండలిలో వినిపించి, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గడ్డం అరుణ్ , నాయకులు కొత్తూరి శ్రీనివాస్, జంగాపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**తంగాళ్ళపల్లి ఫిబ్రవరి 24:** సీఎం మీటింగ్ కు భారీగా తరలిన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ నాయకులు.సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ సమక్షంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్లో జరుగుతున్న బహిరంగ సభకు తంగల్లపల్లీ మండల పట్టభద్రుల తో కలసి భారీగా తరలి వెళ్ళిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే



టోనీ, ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింగ్ గౌడ్ మాజీ జెడ్పిటిసి పూర్మని రామలింగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి మరియు ఎమ్మెల్సీ పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు మరియు నాయకులు తరలి వెళ్లారు.

# ఫ్యాబ్రికేషన్ కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..**

**(కుత్బుల్లాపూర్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం ఇండస్ట్రీ ఏరియాలో "భాష ఖాన్ ఫ్యాబ్రికేషన్" లో ప్రవీణ్, అనే కార్మికుడు ఫ్యాబ్రికేషన్ షాప్ లో గత కొన్ని సంవత్సరల నుంచి ఫ్యాబ్రికేషన్ ఓనర్ భాష ఖాన్ దగ్గర చేసేవారు... కొన్ని అనివార్య కారణాలవల్ల కార్మికుడు ప్రవీణ్ కు రావలసిన వేత్తనం ఇవ్వకుండా ఇబ్బంది పెడు తుండడంతో ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది... మొత్తం రావాల్సిన వేతనం 25,000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ ఎండి. భాష ఖాన్ ను ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టి ంచుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు ప్రవీణ్, తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి



తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్.. హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ ఎండి. భాష తో పలు మార్లు చర్చించి కార్మికుడికి మొత్తం రావాల్సిన వేతనం వేతనం, 25,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... ఫ్యాబ్రికేషన్ కార్మికుడు ప్రవీణ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన రవి సింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు, తెలి యజే శారు ఈ కార్యక్రమంలో అనిల్, సుద ర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు

# పెద్దాయన పేరుతో పైసా వసూల్ లోకల్ లీడర్స్

**మేము చెప్పిందే వేదం మేమే రాజులం మేమే మంత్రులం అంటున్న లోకల్ బాసులు మా మాట కు ఎదురు చెబితే కథమే అంటున్న లోకల్ పెద్దా యన అనుచరులుఎదురుగడ్డ పంచాయతీలో అనేక అక్రమ నిర్మాణాలు మాకు ఏమీ పట్టదు అంట్టు చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు చేతులు తడిపితే ఏ నిర్మాణమైన మా కను సైగల్లో జరుగుతుంది అంటున్న లోకల్ అనుచరులు**



**భద్రాద్రి కొత్తగూడెం** లక్ష్మీదేవి పల్లి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం ఎదురుగడ్డ గ్రామపంచాయతీలో హద్దులు దాటి అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఇవేవీ పట్టనట్లు వ్యవహరిస్తు చొద్యం చూస్తున్న పంచాయతీ మండల జిల్లా అధికారులు. 1/70 యాక్ట్ ను తుంగలో తొక్కుతూ నిర్మాణాలు చేపడుతున్న ఇవేమీ మాకు పట్టవు అన్నట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు. ఏజెన్సీ చట్టాలు ఎదురుగడ్డ పంచాయతీకి వర్తించవు అన్న రీతిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న పంచాయతీ సిబ్బంది నోటీసుల ఇచ్చామంటూ చేతులు దులుపుకుంటున్నారు తప్ప వారి పని ఏంటో వారు చేయలేకపోతున్నా పరిస్థితి. ఇదంతా ఒక ప్లాను ప్రకారమే జరుగుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. పునాది వేసినప్పుడే అడ్డుపడాల్సిన పంచాయతీ సిబ్బంది నిర్మాణం చేసినా కూడా కల్లుండి చూడలేని రీతిగా వ్యవహరిస్తున్నారని ఎటువంటి సందేహం లేదు. కాసులకు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి ప్రతిరోజు పంచాయతీ కార్యాలయానికి వెళ్లాలంటే ఈ నిర్మాణం ఆపోజిట్ రోడ్డున వెళ్ళలి. మండల అధికారులు పంచాయతీలలో పర్యవేక్షించాలి అంటే ఈ అక్రమ నిర్మాణం దాటే వెళ్లాలి అలాంటప్పుడు ఎవరికి కనిపించలేదంటారా లేక ముడుపులు ఏమైనా అందాయ అని అనుకుంటున్న ప్రజలు. ఎదురుగడ్డ పంచాయతీలో కొత్తగా ఇండ్లు కొనుక్కున్న వాళ్ళ దగ్గర నుండి పేర్లు మార్చడం కొరకు లక్షల వసూలు చేస్తున్నారని వినికిడి. ఇటువంటివి దాదాపు ఈ పంచాయతీలోనే పదుల సంఖ్యలో ఉన్నాయంటే మొత్తం మండల వ్యాప్తంగా ఎలా ఉందో పరిస్థితి ఊహించుకోవచ్చు. ఇలాంటివి జరుగుతున్నాయి కాబట్టే అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది వీటిని అరికట్టేది ఎవరు? నోటీసులు ఇచ్చామంటూ చేతులు దులుపుకుంటున్నారు వాటిని ఆపే ప్రయత్నం ఏ అధికారి చేయలేకపోవడం వంటివి చూస్తుంటే ఎదురుగడ్డ పంచాయతీలో ఏ విధంగా డబ్బు చేతులు మారుతుందో అర్థమవుతుంది. ఇకనైనా జిల్లా అధికారులు కల్పించుకొని అక్రమ నిర్మాణాలను తక్షణమే ఆపాలని కోరుతున్నా ప్రజలు


# పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**(కూకట్ పల్లి** కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ లోని మండల పరిషత్ ప్రాథమిక పాంశాలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సందర్శించారు. సోమవారం పాఠశాలలో ని ఏ1వన్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ల్యాబ్ ను జిల్లా విద్యాధికారి విజయ కుమారితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఉన్నత పాఠ శాల ను సందర్శించి విద్యార్థులతో ముచ్చ టిం చారు సిలబస్ వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థులకు చదువు గొప్పతనం వివరి ంచి, వారిలో ఆత్మస్థైర్యం నింపారు. కార్య క్రమ ంలో ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యా యురా లు రాధా ప ద్మజ, పిఎస్ హెడ్మాస్టర్ అను సూ య, ఏ ఎం ఓరవీందర్ రాజు,ఏఏపిసి స్కూల్ చైర్మ న్ దుర్గా భవాని, ఉపాధ్యాయులు మోహన్ రావు సీతా లక్ష్మి, సిద్దయ్య, విటల్ గౌడ్, శ్రీని వాస్, కిరణ్మ విజ యలక్ష్మి, సుధా రాణి, గో విం దు,గౌ డుగు శ్రీనివాస్, రాజశేఖర్ తదిత రు లు పాల్గొ న్నారు

# పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలిపీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లకు శిక్షణా కార్యక్రమంజిల్లా అదనపు కలెక్టర్ నగేష్**





**మెదక్ ఫిబ్రవరి 24 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** శాసనమండలి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, తహసీల్దార్ లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను నిర్వహించాలన్నారు. ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలని, ఎన్ని కల రోజు ముందు(ఈ నెల 26న) ఉదయం 09 గంటలకు జిల్లలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సకాలంలో చేరుకొని, తమకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని సరిచూసుకొని, ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటరు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసు కురావాలన్నారు. ఈ గుర్తింపు కార్డులలోని చివరి 4 అంకెలను సంబంధిత ఫార్మ్ లలో అధికారులు నమోదు చేయాలన్నారు. మొదటగా ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమ చేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. అందులు, ఆసక్తులు ఓటర్లకు సంబంధించి.. 18 సంవత్సరాలు నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకోసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో తమ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తూ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ ఏజెంట్ లను ఫార్మ్ 10 ద్వారా పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని, ఫార్మ్ 16, పేపర్ సీల్ అకౌంట్, పీఓ డైరీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, బ్యాలెట్ బాక్స్ సీలింగ్ అనేది అత్యంత ప్రాధాన్యమైందని, సీలింగ్ విధానాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వెల్లడించారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని కలెక్టర్ స్పష్టం చేశారు.అంతకుముందు ఎన్నికలకు ముందు, పోలింగ్ సమయంలో, పోల్ తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, అన్ని రకాల ఫార్మ్ లతో పాటు నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించి, వారిచే సాధన చేయించి, అవగాహన కల్పించారు.అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ తూప్రాన్ ఆర్డీవో జయ చంద్ర రెడ్డి నివృత్తి చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి , నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా అరెస్ట్ అయిన రైతు అబ్బడి రాజిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

**-జిల్లా రెడ్డి సంఘ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి**



**రాజన్న సిరిసిల్ల జిల్లా/** కొన్ని రోజుల క్రితం అరెస్ట్ అయ్యి జైల్లో ఉన్న తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు చెందిన సామాన్య రైతు అబ్బాడి రాజిరెడ్డి కుటుంబ సభ్యులను పరామార్శించి.. ధైర్యం చెప్పిన జిల్లా రెడ్డి సంఘము నాయకులు రెడ్డి సంఘ నాయకుల ముందు రాజిరెడ్డి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. అబ్బాడి రాజిరెడ్డి కుటుంబానికి జిల్లా రెడ్డి సంఘము అండగా ఉంటుంద నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారం కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, గుండ్ల పెల్లి నరసింహారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు ఎడుమల భూపాల్ రెడ్డి, మండల రెడ్డి సంఘ అధ్యక్షులు వేసిరెడ్డి రామిరెడ్డి, సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణా రెడ్డి, జిల్లా రెడ్డి సంఘ బాధ్యులు బిచ్చల రాజిరెడ్డి, కంది భాస్కర్ రెడ్డి,ప్రేమ్ సాగర్ రెడ్డి,అబ్బాటి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ గణప శివజ్యోతి, తంగళ్ళపల్లి రెడ్డి సంఘం యూత్ అధ్యక్షులు అసాని శ్రీకాంత్ రెడ్డి, గణప మదన్ రెడ్డి, మిట్టపల్లి జవహర్ రెడ్డి, సింగిరెడ్డి ముత్యంరెడ్డి, నర్రా సతీష్ రెడ్డి, కడారి నవీన్ రెడ్డి, భేంద్రం పవన్ రెడ్డి, జిల్లల రెడ్డి సంఘ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్

**కరీంనగర్/తిమ్మాపూర్, ఫిబ్రవరి 24** సీఎం రేవంత్ రెడ్డి కరీంనగర్ వస్తున్న నేపథ్యంలో సోమవారం ఉదయం మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్యను ఎల్ఎండి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. తెల ంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు ముఖ్యమంత్రి వస్తున్న సంధర్బంగా మాలలను ముదస్టు అరెస్టు చేయడం చాలా బాధాకారమన్నారు. తెల ంగాణలో కులగన జనాభా ప్రతి పదికన 2023 ఎస్సీ రిజర్వేషం 20%



పెంచాలి. వర్గీకరణ చేయాలి అనుకుంటే మలాలా మలాలా ఊప కులాల జనాభా ప్రాతి పదికన మాదిగ మాదిగల ఊప కులాల తిప థి కన చట్టపద్ధంగా, న్యాయబద్ధంగా టు లో 341జీఓ ప్రకారంగా అమలు చేయా లని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



**వేములవాడ** తంగళ్ళపల్లి మండలం సారంపల్లి ప్రధాన కూడలి వద్ద సోమవారం ఘోర ప్రమాదం వాటిల్లింది. ఈ దుర్ఘటనలో ఒకరుదుర్మరణం పొందాడు.ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న ఘటనలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడు తీవ్ర గాయాల పాలయ్యాడుసారంపల్లి గ్రామ ప్రధాన కూడలి వద్ద బైకును ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన నిశాంత్ (17) తల పగిలి అక్కడికక్కడ మృతి చెందాడు.అందిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతుడి కుటుంబంకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదే హానికి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. యువకుడు మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

# వేములవాడ మూల వాగులో గుర్తుతెలియని మగ వ్యక్తి శవం లభ్యం



**వేములవాడ** వేములవాడ పట్టణ పరిధి తిప్పాపూర్ మూలవాగు బ్రిడ్జి కింద గుర్తుతెలియని మగ వ్య క్తి వయసు అందాజు 35 - 40 సంవ త్స రాల మధ్య కలిగి ఉండి , లైట్ బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ మరియు కాకి కలర్ టీ షర్ట్ ధరి ంచి, కొద్దిగా బట్ట గుండు కలిగి , మాసిన గడ్డం, మీ సాలు కలిగి ఉన్న వ్యక్తి చనిపోయి చని పోయి ఉన్నాడని పోలీసులు తెలి పారుఆచూకీ తెలిసినవారు వేములవాడ పోలీస్ స్టేషన్లో గాని లేదా 100 డేలు కాల్ చేసి గాని వివరములు తెలి పా లని వేములవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ పేర్కొ న్నారు

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..